

2024 ఫిబ్రవరి-మార్చి నెలలో కూల్చివేతలు..ఫైల్‌ఫోటో


# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 29 ఆగస్టు 2025 | పేజీలు 8


# చిన్నదామెర చెరువు కబ్జా..!
# కథ కంచికేనా..!


మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,
పెన్ పవర్, ఆగష్టు 28:


2021లోనే "పెన్ పవర్" దినపత్రికలో చిన్నదామెర చెరువు కబ్జాపై ప్రత్యేక కథనంతో నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా, అధికారులు నిర్లక్ష్యం వహించారు.. 2024 ఫిబ్రవరిలో అదే అక్రమ కట్టడాలపై హైకోర్టు ఆదేశాలతో నగరంలోని కొన్ని చెరువుల పరిశీలనలో భాగంగా..! న్యాయ నిపుణుల ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది హైకోర్టు.. 2024 ఫిబ్రవరి 18న "సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రవీణ్ కుమార్" తెలంగాణ రెవెన్యూ సంబంధిత ప్రభుత్వ ప్లీడర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో న్యాయ నిపుణుల కమిటీ బృందం, దుండిగల్ చిన్నదామెర చెరువును సందర్శించి పరిశీలించింది.. కబ్జాను గుర్తించిన బృందం సంబంధిత అధికారులను నివేదిక కోరడంతో..! 08-20 ఎకరాలు ఆక్రమించి, "ఐఏఆర్ఇ అండ్ యంఎల్ఆర్ఐటియం" కళాశాల నిర్మాణాలు చిన్నదామెర చెరువులోనే ఉన్నట్టు, నిర్ధారణకు వచ్చిని అధికారులు, కూల్చివేతలకు సిద్ధమయ్యారు..! హాస్యాస్పద విషయం ఏమిటంటే..! మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి చెరువు కబ్జాకు సహకరించిన అధికారులే..! కూల్చివేతలకు సిద్ధమై చర్యలు ప్రారంభించారు.. ఏమైందో ఏమోకానీ..! అకస్మాత్తుగా ఆ చర్యలు కూడా నిలిపేసి ఏడాదిన్నర గడిచింది.. పైగా ఆ కూల్చివేతల ఘటన ఒక పీడకలగా భావించారో ఏమో ఏడాదిన్నరగా, తదుపరి చర్యల ఊసేలేదు.. యధాస్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆర్డర్ ఉందని చెబుతున్న అధికారులు,. కూల్చేసిన భవనాన్ని మళ్ళీ ఎలా నిర్మించారు.. ప్రశ్నించడానికి బాధ్యతగల అధికారులు లేరు.. అధికారుల్లో పారదర్శకత అంతకంటే లేదు.. తెలంగాణలో రోజు రోజుకు "సిస్టమ్" అబాసుపాలు అవుతుంది.. పరాధీనం అవుతున్న ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు దిక్కుమొక్కు లేకుండా పోయింది.. చిన్నదామెర చెరువుకు, నీళ్ళు రాకుండా కట్టుకాలువలు మూసివేసి..! చెరువులో అక్రమ కట్టడాలు.. అధికారులకు తెలియకుండా సాధ్యమేనా..? 2021 లోనే ఆధారాలతో, పెన్ పవర్ దినపత్రికలో వార్తా కథనాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం.. చివరికి న్యాయస్థానం అక్షింతలు వేశాక 2024 ఫిబ్రవరిలో చిన్నదామెర చెరువు సందర్శనలు, కలెక్టర్ పరిశీలనలు హడావుడి చేశారు.. అంతా సద్దుమణిగింది.. కానీ కబ్జాలో ఉన్న 8-20 ఎకరాలు కాపాడుతారా..? అమ్ముకుంటున్నారా..? అధికారం ఉందనే అహంతో ప్రజల ఆస్తులకు శఠగోపం..

## చెరువులోకి నీళ్ళు రాకుండా గొలుసుకట్టు కాలువలు ఆక్రమించి..! చెరువు కబ్జా..!



దుండిగల్ విలేజ్ చిన్నదామెర చెరువులో కళాశాల భవనం.. ఫైల్‌ఫోటో..

-2లో

2024 ఫిబ్రవరి 17న చిన్నదామెర చెరువును సందర్శించిన, న్యాయ నిపుణుల బృందం.. ఫైల్‌ఫోటో..



- దుండిగల్ లేక్‌ఐడి నెం.2811 చిన్నదామెర చేరువులో 8-20 ఎ. కబ్జాపై నిర్లక్ష్యం..!
- చిన్నదామెర చెరువులో 11 అక్రమ కట్టడాలు ఉన్నట్టు నిర్ధారించి ఏడాదిన్నర..
- భారీ పోలీసు బలగాలు మోహరించి.. పాక్షిక చర్యలతో మమాః అనిపించారు..
- నాడు చెరువులో కళాశాల నిర్మాణం అంతా అధికారుల కనుసన్నల్లోనే..!
- నేడు అదే చెరువు కబ్జాపై అధికారులు నిర్లక్ష్యంతో చర్యలకు దూరం..!
- పాక్షికంగా కూల్చేసిన కళాశాల నిర్మాణం మళ్ళీ నిర్మించి, నిర్వహణకు సిద్ధం..
- ఏడాదిన్నర క్రితం హడావుడి చేశారు.. ఇప్పుడు అలసత్వం వహిస్తున్నారు..

## నోటీసులిచ్చిన అక్రమ షెడ్డుపై..! చర్యలేవి తహశీల్దార్ సాబ్..?



227 ప్రభుత్వ భూమిలో నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డు.. ఫైల్‌ఫోటో..

అదనపు కలెక్టర్ సార్ అడగలేరు..! ఆర్డీవో సారు పట్టించుకోరు..!


- 227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్డుపై ఏడాది దాటినా..! చర్యలు శూన్యం..
- బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో అక్రమంగా 40 ఫీట్ల సీసీరోడ్డు..
- ఈ రెండు చోట్ల నోటీసులిచ్చిన దుండిగల్ తహశీల్దార్ చర్యలు శూన్యం..
- అధికారుల్లో నిజాయితీ..! విధుల్లో పారదర్శకత లోపిస్తే..!ఇలాగే ఉంటుందేమో..?

-3 &4లో

## యుద్ధ ప్రాతిపదికన నష్టాన్ని అంచనా వేయండి..
## వర్షాలపై సమీక్ష సందర్భంగా సీఎం రేవంత్

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రంలో వచ్చిన భారీ వ ర్షాలపై సమీక్ష నిర్వహిం చారు సీఎం రేవంత్ రెడ్డి. గురు వారం (ఆగస్టు 28) మెదక్, కామారెడ్డి జిల్లాలలో వరద ప్రభా విత ప్రాంతాలపై ఏరియల్ సర్వే చేసిన సీఎం.

-5 లో





# చిన్నదామెర చెరువు కబ్జా..! కథ కంచికేనా..!



చిన్నదామెర చెరువులో కళాశాల భవనాలను సందర్శించిన అప్పటి కలెక్టర్ గౌతమ్.. ఫైల్‌ఫోటో..



చిన్నదామెర చెరువులో కళాశాల మరో భవనం.. వృత్తంలో ఎఫ్‌టిఎల్ గుర్తింపు..




ఎఫ్‌టిఎల్ హద్దును గుర్తించిన అధికారులు..

హైదరాబాద్ మహానగరం అభివృద్ధి దేవుడెరుగు..! భారీ వర్షాలు వస్తున్నాయని, వాతావరణ శాఖ సమాచారం వింటేనే నగర ప్రజలు వణికి పోతున్నారు.. మరోవైపు నగరంతో పాటు, హైదరాబాద్ శివారు ప్రాంతాల చెరువులకు సంబంధిత అధికారులే గండంగా తయారయ్యారు.. కేవలం నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతోనే చెరువులు, కట్టుకాలువలు అంతరించి పోతున్నాయి.. దీంతో భవిష్యత్తులో ప్రజల మనుగడకే పెను ప్రమాదంగా మారే అవకాశం లేకపోలేదు.. మరో ఐదేళ్ళలో పెద్దపెద్ద చెరువులు కుంటలుగా మారే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.. రైతేరాజు..! దేశానికి వెన్నుముక రైతు..! రైతులేనిదే రాజ్యం లేదంటారు..! ఇదంతా పొగడ్తలకే పరిమితమైంది.. రేయింబవళ్ళు కష్టపడి రైతుపండించిన పంటతో దళారులు కోటీశ్వరులు అవుతున్నారు.. రైతు మాత్రం అదే ఎండిన డొక్కలు.. ఒకపూట తింటే మరోపూటకు నీళ్ళు తాగి బతకాల్సిన పరిస్థితి నేటికీ గ్రామాల్లో చూస్తున్నాం.. రైతులు అంటేనే అధికారుల్లో అదో చిన్నచూపు..! అందుకే రైతులు పిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోరని చిన్నదామెర చెరువు కబ్జానే ఒక ఉదాహరణ.. కట్టు కాలువలను మూసేసి చెరువుకు వచ్చే నీటిని అడ్డుకుంటూ, చెరువును కూడా కబ్జాచేస్తున్నారని పలుమార్లు రెవెన్యూ.. నీటిపారుదల శాఖల అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదు..

## వాల్టా చట్టాలను తుంగలోతొక్కి..!

ఇరిగేషన్ చట్టాలను కాలరాస్తున్న ఆక్రమణ దారులకు వత్తాసుగా నీటిపారుదల శాఖ వ్యవహరిస్తోంది.. దుండిగల్ ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలోని తాండా-1 మీదుగా, "మిర్చి వెంచర్"..! మరో రెండు వెంచర్‌ల మధ్య నుండి వేళ్లే కట్టుకాలువను వాల్టా చట్టాలకు వ్యతిరేకంగా, నాలాను ఒక పక్కకు జరిపి "భూగర్భ డ్రెయినేజీగా మార్చారు.. సుమారు 10 ఫీట్ల వెడల్పుతో ఉండాల్సిన గొలుసు కట్టుకాలువను కేవలం రెండు ఫీట్ల వెడల్పుతో స్లాబు నిర్మాణం చేసి వదిలేశారని దుండిగల్ రైతులు ఆరోపించారు.. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో చెరువులు, కుంటలు కట్టుకాలువలు ఈవిధంగా కనుమరుగు అవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.. అందుకే చిన్నదామెర చెరువు అలుగు పోయడం లేదని రైతులు "పెన్ పవర్"ప్రతినిధితో తెలిపారు..

## కట్టుకాలువ అడ్డంకులపై.. ఇరిగేషన్ నిర్లక్ష్యం..

దుండిగల్ గ్రామంలోని ఈ చిన్నదామెర చెరువు లేక్ఐడి 2811 సర్వే నెంబర్ 405లో చెరువు విస్తీర్ణం "ఎ.78.20 గు."కాగా..! ఎఫ్‌టిఎల్ విస్తీర్ణం "ఎ. 52.09 గుం..! బఫర్ జోన్ "ఎ.18.14 గుం. మొత్తం "ఎ.149.03 గుం..! ఉన్నట్లు అధికారులు చెబుతున్నదే.. చివరికి "ఎ.8.20గుం. కబ్జాకు గురైనట్లు కూడా అధికారుల నివేదికలో సమర్పించినదే..! చిన్నదామెర చెరువులోనికి నీరు చేరాలంటే ఉన్న మార్గాలలో ఒకటి దుండిగల్ తాండా-1 పక్కన ఉన్న "కుమ్మరి కుంట" "చెట్టి కుంట" నుండి వచ్చే కట్టుకాలువల నీటితోనే చిన్న దామెర చెరువులోకి నీరు చేరుతుందని స్థానిక రైతులు చెబుతున్నారు.. ఈ చెరువు కింద ఓ రైతుకు చెందిన సర్వే నెంబర్ 48లో వరి ధాన్యం పంటలకు చిన్నదామెర చెరువు నీటితోనే వ్యవసాయం చేస్తున్నట్లు "పెన్ పవర్" ప్రతినిధితో తెలిపారు..

-
మొదటి
పేజి తరువాయి

కంచే చేను మేసిన చందంగా చెరువుల పరిస్థితి తయారైంది.. అధికారులు విధుల్లో ఉండటం లేదా, అంటే అదేంకాదు..! నిత్యం నీటిపారుదల శాఖ వర్క్ఇన్‌స్పెక్టర్ మొదలుకొని ఏఈఈ, డీఈఈ, ఈఈ, వరకు..! ఫీల్డ్‌కు వెళ్ళేవారు ఉన్నారు.. ఆర్ఐ నుండి తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ వరకు..! ఫిర్యాదులు వెళ్తూనే ఉంటాయి..! కానీ పట్టించుకోరు.. జవాబుదారీ తనం జాడలేదు.. కారణం ముడుపులకు అలవాటుపడి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు తిలోదకాలు పలుకుతున్నారు.. అందుకే చెరువుల్లో అక్రమ కట్టడాలను నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు, బరితెగించి, బహిరంగంగానే సహకరించడానికి కూడా వెనుకాడటం లేరు.. దుండిగల్ గండిమైసమ్మ మండలం చిన్నదామెర చెరువులో తిమింగలాలు తిష్ట వేసాయి.. చిన్నదామెర చెరువు కబ్జాకు పక్కా పథకం పన్నారు..రింగ్‌రోడ్డు సమీపంలో ఉన్న కుమ్మరి కుంట చెరువు నుండి చిన్నదామెర చెరువుకు, ఉన్న గొలుసు కట్టుకాలువ కనుమరుగు చేశారు..స్థానిక బాధిత రైతులు రెవెన్యూ, ఇరిగేషన్ చుట్టూ ప్రదక్షిణలు చేసినా చర్యలు తీసుకోక పోగా, ఫిర్యాదు చేసిన పాపానకి కబ్జాదారులు రైతులపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి..చెరువును పరిశీలించేందుకు 2024 ఫిబ్రవరి 17న తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో చిన్నదామెర చెరువును, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో న్యాయ నిపుణుల బృందం, సందర్శించింది.. చెరువులో అక్రమ కట్టడాలు ఉన్నట్టు నిర్ధారణకు వచ్చిన బృందం, నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.. పరిస్థితి చేయిదాటే ప్రమాదం ఉందని గమనించిన అధికారులు సర్వే నిర్వహించి 8-20 ఎకరాల్లో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి చెందిన "ఐఏఆర్ఇ అండ్ యంఎల్ఆర్ఐటియం" కళాశాల భవనాలు ఉన్నట్టు నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే.. ఆతర్వాత కూల్చివేతల డ్రామాను రక్తికట్టించిన అధికారులు, పూర్తిగా చర్యలు తీసుకోకుండా వదిలేశారు.. ఇదంతా ఏడాదిన్నర క్రితం అధికారులు, కబ్జాదారుల నడుమ కొనసాగిన హైడ్రామా..!

## చెరువు మధ్య నుంచి..! కళాశాలకు రోడ్డు..

దుండిగల్ గ్రామ పరిధిలోని "చెట్టికుంట..చిన్న దామెర" చెరువులకు నిత్యం నీరు ప్రవహించే ప్రదేశంలో.. మద్యనుండి కళాశాలకు వెళ్ళడానికి ఎఫ్‌టిఎల్ బఫర్ స్థలం ఆక్రమిస్తూ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు.. "లంచాలకు" మరిగిన కొందరు అవినీతి అధికారులు, "మన్నుతిన్న పాములా" సైలెంట్‌గా ఉన్నారని రైతులు ఆరోపిస్తున్నారు.. చెరువు కబ్జాలో ఉన్న "యంఎల్ఆర్ఐటియం" ఐఏఆర్ఈ" కళాశాలలు మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, ప్రస్తుత మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి సంబంధించినది అయినందునే..! రైతులు పిర్యాదులు చేసినా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని..! దుండిగల్ గ్రామానికి చెందిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు..

## హడావుడి చేశారు.. అలసత్వం ప్రదర్శిస్తున్నారు..

దుండిగల్ గ్రామ పరిధిలోని చిన్నదామెర చెరువు కబ్జాలో 8-20 ఎకరాల్లో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి చెందిన "ఐఏఆర్ఇ అండ్ యంఎల్ఆర్ఐటియం" కళాశాల భవనాలు ఉన్నట్టు గుర్తించిన అనంతరం.. అధికారుల సందర్శనలతో హడావుడి చేశారు.. డిప్యూటీ "సోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రవీణ్ కుమార్..! గవర్నమెంట్ ప్లీడర్(జి.పి) శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారుల బృందం పరిశీలన..! అప్పటి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, వివిధ విభాగాల అధికారులతో చిన్నదామెర చెరువును నిర్మించారు.. భారీగా పోలీసులు మోహరించి, కూల్చివేతలు చేపట్టారు.. కొంత వరకు కూల్చేసిన తర్వాత, ఒప్పంద ఒడంబడికలతో సైలెంట్ అయినట్టు సమాచారం.. ఏదిఏమైనప్పటికీ పలుకుబడి ఉన్నోళ్ళకు, అధికారులు అనుకూలంగానే వ్యవహరిస్తారని దుండిగల్ చిన్నదామెర చెరువు కబ్జాతో స్పష్టమవుతుంది..



2024 ఫిబ్రవరి-మార్చిలో కూల్చివేతల్లో భారీగా పోలీసులు మోహరించిన.. ఫైల్‌ఫోటో..











227 ప్రభుత్వ భూమిలో నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డు.. ఫైల్‌ఫోటో..

# నోటీసులిచ్చిన అక్రమ షెడ్డుపై..!

# చర్యలేవి తహశీల్దార్ సాబ్..?

## అదనపు కలెక్టర్ సార్ అడగలేరు..! ఆర్డీవో సారు పట్టించుకోరు..!

- 227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్డుపై ఏడాది దాటినా..! చర్యలు శూన్యం..
- బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో అక్రమంగా 40 ఫీట్ల సీసీరోడ్డు..
- ఈ రెండు చోట్ల నోటీసులిచ్చిన దుండిగల్ తహశీల్దార్ చర్యలు శూన్యం..
- అధికారుల్లో నిజాయితీ..! విధుల్లో పారదర్శకత లోపిస్తే..!ఇలాగే ఉంటుందేమో..?

మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,
పెన్ పవర్, ఆగష్టు 28:

దుండిగల్ మండలంలో రెవెన్యూ అధికారుల మరో బాధ్యతా రహితం.. బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో తహసీల్దార్ నోటీసులు ఇచ్చిన చోట..! రైతుల ముసుగులో 40 ఫీట్ల అక్రమ సీసీరోడ్డు నిర్మాణానికి రెవెన్యూ, మున్సిపల్ అధికారులే సూత్రదారులుగా వ్యవహరించారు..ఈ వ్యవహారంలో రెండు నిర్మాణ సంస్థలతో, ఓ అధికారపార్టీ చోటా నాయకుడు, సీఎం సన్నిహితుడు రూ.కోట్లలో ఒప్పందం కుదుర్చుకున్న సదరు నాయకుడు..! సుమారు 100 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డుకి అధికారులతో బేరం కుదుర్చుకున్నట్లు సమాచారం..? కలెక్టర్ విచారణకు ఆదేశించినా..! నేటికీ చర్యల్లేవు..! ఒక ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కబ్జాదారులు అంటారు.. బాగానే ఉంది.. మరి అధికారులే కట్టబెడితే ఏమంటారు..?

అధికారుల ముసుగులో కబ్జాదారులను మించి అక్రమాలకు పాల్పడుతున్నారా..? అసలు ఏం జరుగుతోంది..? ప్రశ్నించే వాళ్ళు లేకపోతే ప్రభుత్వ ఆస్తులు కబ్జాదారులకు ధారాదత్తం చేస్తారా..? ప్రభుత్వ భూముల పరిరక్షణకు నియమించిన రెవెన్యూ వ్యవస్థ, పరోక్షంగా భూములను అమ్ముకుంటున్నారా.? 25 ఏళ్ళుగా హైకోర్టు పరిధిలోనే ఉన్న బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో, ప్రముఖ బిల్డర్ సురేందర్ రెడ్డి, 400 గజాల్లో నిర్మించిన అక్రమ షెడ్డు నిర్మాణానికి, 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా నిర్ధారించి..! 2024 మే 7న పది రోజుల్లో చర్యలు తీసుకోబోతున్నట్లు నోటీసులు జారీచేసిన దుండిగల్ తహశీల్దార్, ఏడాది దాటినా షెడ్డుపై శాశ్వత చర్యలేవి..? చర్యలకు బదులు మరేదైనా తీసుకున్నారా..? ఇదిలా ఉండగా నోటీసులు ఇచ్చిన అదేచోట ప్రభుత్వ నిధులతో కబ్జాదారులకు సీసీరోడ్డు నిర్మాణానికి గత జిల్లా కలెక్టర్, ప్రస్తుత తహశీల్దార్ కీలకంగా వ్యవహరించారు.. దుండిగల్ మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అధికారులే, ప్రధాన సూత్రదారులుగా, సర్వత్రా విమర్శలు వస్తున్నాయి..


- రెండుసార్లు పాక్షిక కూల్చివేతలతో లక్షల్లో ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలు..
- అక్రమ కట్టడాల కూల్చివేతల్లో పేదలను బయటకు ఈడ్చుకెళ్ళి కూల్చేసే రెవెన్యూ..
- అక్రమ షెడ్డులో కరెంట్ సామాగ్రి ఉందని.. పిట్టకథలు చెబుతున్నారంటే అర్థం..?
- ఉన్నతాధికారులను ప్రశ్నించినా..! మౌనం వహిస్తున్నారే కానీ చర్యల్లేవు..
- తిలాపాపం తలాపిడికెడుగా..! నోటీసులిచ్చి బేరం కుదుర్చుకుంటున్నారా..?
- గత కలెక్టర్ అండతో 227 కబ్జా దారులకు అక్రమ సీసీరోడ్డు నిర్మాణం..
- రూ.60 లక్షలు పంచాయతీరాజ్ నుండి ఎస్‌డిఎఫ్ నిధుల దుర్వినియోగం..
- నిధులు అధికారులకట..? సీసీరోడ్డు నిర్మాణం ఖర్చు కబ్జాదారులకట..?
- బలే మంచి బేరము..తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో కలిసొచ్చింది..
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తాటతీసే పాలకులు..ఇప్పుడు ఆ పరిస్థితి లేదంతే..?
- దుండిగల్ మండలం ప్రభుత్వ భూముల్లో ఒప్పందపు సీసీరోడ్డు నిర్మాణాలు..
- 2024లో బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డు నిర్మాణం..
- 2025లో బౌరంపేట్ 166 ప్రభుత్వ భుమిలో ఒప్పందపు సీసీరోడ్డు..
- కబ్జాదారులకు అమ్ముడు పోతున్నారా..? అలసత్వం ప్రదర్శిస్తున్నారా..?
- వందలు, వేలకోట్లు విలువచేసే ప్రభుత్వ భూముల్లో కరెప్షన్ కమామీషు..?



227 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డు నిర్మాణం..ఫైల్‌ఫోటో..

మేడ్చల్ జిల్లా దుండిగల్ మడలం, బహుదూర్‌పల్లిలో సర్వే నెం.227లో సుమారు రూ.30 వేలకోట్లు విలువైన 353.35 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలో రెవెన్యూ అధికారులు చిత్రవిచిత్రంగా వ్యవహరిస్తున్నారు.. ఈ విషయంలో అధికార యంత్రాంగం అంతా బహిరంగంగానే సహకరించడం విశేషం.. ఈ వ్యవహారంలో కావల్‌కార్ నుండి కలెక్టర్ వరకు భాగస్తులే..? హాస్యాస్పద విషయం ఏమిటంటే..? సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు, తహశీల్దార్ నోటీసులు జారీచేసిన అదేచోట, సీసీరోడ్డు నిర్మాణం జిల్లా కలెక్టర్ సహా తహశీల్దార్ సహకరించడం గమనార్హం.. 22ఎ కింద నిషేధిత జాబితాలో ఉన్న 227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణానికి, పంచాయతీరాజ్ ఎస్‌డిఎఫ్ నిధులకు ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ ఆమోదం, స్థానిక తహశీల్దార్ అండ..! దొంగలు దొంగలు ఊర్లు పంచుకుతిన్న చందంగా తయారైందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ధరణీ లోపాలతో, అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసిన రెవెన్యూ అధికారులు..! భూ భారతి చట్టం అమలులోకి వచ్చాక కూడా అక్రమ రిజిస్ట్రేషన్‌లు రద్దుచేయడానికి వెనకడుగు వేయడం ఎందుకు..? తప్పుడు ధరణిని పరిగణలోకి తీసుకొని, చేసిన రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయడంలో, జాప్యం దేనికి.? తీసుకున్న ముడుపులు అడ్డొస్తున్నాయా..? అదే 353.35 ఎకరాలు ప్రభుత్వ పోరంబోకు భూమిగా అక్రమ షెడ్డుకు నోటీసులిచ్చిన తహశీల్దార్, చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో జిల్లా అధికారులే తేల్చాలి..

-మిగతా 4లో



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2 days show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq.yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

07/5/24
Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277

అక్రమ షెడ్డుకు దుండిగల్ తహశీల్దార్ ఇచ్చిన నోటీసు..2024 మే 7న..



ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిధులతో అక్రమ సీసీరోడ్డు ఇదే.. ఫైల్‌ఫోటో..


# నోటీసులిచ్చిన అక్రమ షెడ్డుపై..! చర్యలేవి తహశీల్దార్ సాబ్..?



227 ప్రభుత్వ భూమి ఆక్రమణలో భాగంగా, నర్సరీ ఏర్పాటు..



బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో అక్రమంగా 40 ఫీట్ల సీసీరోడ్డు..



DUNDIGAL MUNICIPALITY – MEDCHAL-MALKAJGIRI DISTRICT

Office of the Municipal Commissioner,
Dundigal Municipality,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District.

To
The Tahsildar,
Dundigal Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District,
HYDERABAD – 500 043.

Sir,

Sub: Dundigal Municipality – Town Planning Section – request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 166, 166/3, 166/1, 147, 166, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District – Regarding.

With reference to the subject cited it is to inform you that this office has requesting you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 166, 166/3, 166/1, 147, 166, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District.


As such, you are request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 166, 166/3, 166/1, 147, 166, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District or not so as to take a decision over the issuance of said Survey Numbers.

Yours faithfully,

COMMISSIONER
Dundigal Municipality

Copy Enclosure: Sketch map Drawing.

మున్సిపల్ కమిషనర్ లేఖతో తహశీల్దార్ సర్వే చేసి, హద్దులు గుర్తింపు..



File No. B/169/2025

Dated:20-02-2025.

FORM-I

NOTICE UNDER THE RULE 3 OF THE ANDHRA PRADESH ASSIGNED LANDS [PROHIBITION OF TRANSFERS] RULES, 1977

To
Smt. Shakuntala Devi W/o. Satyanarayana
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Whereas, you are found to have assigned lands specified in the schedule below:

And whereas, it has come to notice that you have transferred the said assigned land in contravention of the provisions of the Sub-Section [2] of Section 3 of the Andhra Pradesh Assigned Land [Prohibition of Transfers] Act, 1977;

And whereas, under section 4 of the Act, this land is liable to be resumed to Government for violation of provisions contained in the Section 3 of the Act;

You are hereby directed to show cause within [fifteen] 15 days of receipt of this notice as to why the assignment made to you should not be cancelled and the land be resumed to Government.

THE SCHEDULE


| Village | Sy. No. | Extent Ac-gts | Description of the land | Name of the transferee | Nature of transfer & date | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| Bowrampet | 166/3 | 10-00 | Assigned Land | Sri. Janga Reddy Sri. Srinivas Reddy | By the way of construction | Violated by the way of construction |

Place : Gandimaisamma-Dundigal Mandal
Date : -02-2025.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

To
Smt. Shakuntala Devi W/o. Satyanarayana
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

2025 ఫిబ్రవరి 20న 166 నోటీసు..



File No. B/169/2025

Dated:20-02-2025.

FORM-I

NOTICE UNDER THE RULE 3 OF THE ANDHRA PRADESH ASSIGNED LANDS [PROHIBITION OF TRANSFERS] RULES, 1977

To
Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Whereas, you are found to have assigned lands specified in the schedule below:

And whereas, it has come to notice that you have transferred the said assigned land in contravention of the provisions of the Sub-Section [2] of Section 3 of the Andhra Pradesh Assigned Land [Prohibition of Transfers] Act, 1977;

And whereas, under section 4 of the Act, this land is liable to be resumed to Government for violation of provisions contained in the Section 3 of the Act;

You are hereby directed to show cause within [fifteen] 15 days of receipt of this notice as to why the assignment made to you should not be cancelled and the land be resumed to Government.

THE SCHEDULE

| Village | Sy. No. | Extent Ac-gts | Description of the land | Name of the transferee | Nature of transfer & date | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| Bowrampet | 166 | 2-00 | Assigned Land | Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah | By the way of construction | Violated by the way of construction |

Place : Gandimaisamma-Dundigal Mandal
Date : -02-2025.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

To
Sri. Gadila Satyanarayana S/o. Ram Chandraiah
R/o. Bowrampet Village,
Gandimaisamma-Dundigal Mandal.

Copy to the Mandal Girdawar, Gandimaisamam-Dundigal Mandal to serve the Notice and return served copy.

2025 ఫిబ్రవరి 20న, 166లో దుండిగల్ తహశీల్దార్ ఇచ్చిన నోటీసులు..

**2024 మే 7వ తేదీన బహుదూర్‌పల్లి సర్వే నెం. 227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్డుకు ఇచ్చిన నోటీసులోనూ 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా పేర్కొన్న తహశీల్దార్ మతీన్ నేటికీ షెడ్డుపై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.. హాస్యాస్పద విషయం ఏమిటంటే దుండిగల్ తహశీల్దార్ మతీన్ నోటీసులు ఇచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు పక్కనుండే ప్రభుత్వ నిధులతో, ప్రభుత్వ భూమిలో కబ్జాదారులకు, భవిష్యత్తు కబ్జాల ప్రోత్సాహానికి రూ.60 పంచాయితీరాజ్ నిధులతో (ఎస్‌డిఎఫ్) సీసీరోడ్డు నిర్మాణం చేపట్టడం, జిల్లా అధికారులను అభినందించక ఉండలేము.. బౌరంపేట్ 166 ప్రభుత్వ భూమిలో నోటీసులు ఇచ్చిన తహశీల్దార్ మతీన్, అక్కడ కూడా సీసీరోడ్డుకి సహకరించారు.. ఏదిఏమైనప్పటికీ దుండిగల్ తహశీల్దార్ మతీన్‌కి నోటీసులు అంటే, విలువలేని చిత్తుకాగితాలవలే భావిస్తున్నట్టు స్పష్టమవుతుంది.. సారు విధులు కబ్జాదారుల కోసమే అన్నట్టు ఉందని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి..**

## ధరణీ తప్పుల తడక అన్నారు..! తప్పుడు రిజిస్ట్రేషన్‌ల రద్దేది..?

ధరణీ తప్పుల తడక అన్నారు.. నిజమే సమస్యలు ఎన్నో తలెత్తాయి..! ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. ప్రభుత్వ భూములు అక్రమార్కులకు అప్పనంగా కట్టబెట్టేందుకు మాత్రం, ధరణీ చట్టంలోని లోపాలు పరిగణలోకి తీసుకుని, నిషేధిత ప్రభుత్వ భూమిలో, సుమారు 200 ఎకరాలు రిజిస్ట్రేషన్‌లు చేసిన అధికారులపై చర్యలేవి.? బహుదూర్‌పల్లి సర్వే నెం. 227 పోరంబోకు భూమిని ధరణీ రిజిస్ట్రేషన్‌ల ద్వారా అక్రమార్కులకి కట్టబెట్టడానికి మాత్రమే ధరణీ చట్టం వర్తిస్తుందా..? ధరణీ చట్టాన్ని తప్పుల తడకగా భావించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం..! ప్రజా అభీష్టం మేరకు, భూ భారతి చట్టాన్ని అమలు చేశారు బాగుంది.. ప్రత్యామ్నాయాన్ని గుర్తించి నందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేయాలి..! అదే సమయంలో, ప్రభుత్వ భూమిని ధరణీ రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయడంలో వెనకడుగు దేనికి..? ఈ ధరణీ లోపాలను, సీసీఎల్‌ఏ కమిషనర్ నుండి జిల్లా కలెక్టర్‌లు, తహశీల్దార్‌ల వరకు అందరికీ తెలిసిందే..! అందుకేనా..! 25 ఏళ్ళుగా హైకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ..! ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ (ఐఏఎస్) చదివిన అధికారులు హైకోర్టును ధిక్కరించి..! సర్వే నెం.227 ప్రభుత్వ (పోరంబోకు) భూమిలో 2022 నుండి 2023 వరకు ధరణీ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ పూర్తి చేశారు..! ధరణీ రిజిస్ట్రేషన్‌లు పట్టా పాసు బుక్కులు, నాలా కన్వర్శన్‌లు జారీ చేయడాన్ని ఏవిధంగా చూడాలి..? అధికార దుర్వినియోగానికి పాల్పడి..? ధరణీ లోపాలను భాగానే వాడుకున్నారని అనుకోవాలా..?



బౌరంపేట్‌లో అక్రమ సీసీరోడ్డు నిర్మాణం..

## బౌరంపేట్ 166 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డు..

రాజు తలచకుంటే దెబ్బలకు కొదవలేదు..! ప్రభుత్వ అధికారులు తలచుకుంటే కబ్జాలకు అడ్డులేదు..! ప్రభుత్వ భూముల్లో అక్రమార్కులకు సీసీరోడ్లు వేయాలంటే కాస్త పలుకుబడి ఉంటే చాలు..! ఎలాగో అవినీతి అధికారులు దండిగానే ఉన్నారు కాబట్టి..! రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకుంటే..! ప్రభుత్వ భూములు కబ్జా చేసుకోవడం పెద్ద పనేమికాదని నిరూపిస్తున్నారు దుండిగల్ రెవెన్యూ అధికారులు..మున్సిపల్ "కమిషనర్-అండ్ తహశీల్దార్" విధుల నిర్వహణతో ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతోంది..? చట్టాలు అంటే విలువ లేదు..! ప్రభుత్వ విధులంటే బాధ్యత లేదు..! అధికారికంగా, చట్టపరంగానే జారీచేసిన నోటీసులను సైతం, తహశీల్దార్ మతీన్ చిత్తు కాగితాల వలె భావిస్తున్నారు.. బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్డుకు నోటీసులు ఇచ్చిన తహశీల్దార్, ఏడాది గడిచినా చర్యలు తీసుకోకపోయినా అదనపు కలెక్టర్, ఆర్డీవో ప్రశ్నించలేరనే ధీమాతో చర్యలపై నిర్లక్ష్యం వహిస్తుండగా..! బౌరంపేట్ సర్వే నెం.166/1, 166/3, ప్రభుత్వ భూమి విషయంలోనూ తహశీల్దార్ అదే ధోరణితో వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది ..! "ఆపరేషన్ 166 ఏ 40" ఫీట్ల రోడ్డు కోసమే..! తహశీల్దార్‌ను బదిలీ చేయకుండా మాజీ కలెక్టర్ సిఫార్సులు ఉన్నట్టు సమాచారం.. 2025 ఫిబ్రవరి 20న నోటీసులు ఇచ్చిన దుండిగల్ తహశీల్దార్ మతీన్..! అక్రమ సీసీరోడ్డు కోసం మున్సిపల్ కమిషనర్ లేఖకి, స్పందించి అదే 166 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డుకు హద్దులు గుర్తించి, స్కెచ్‌ప్లాన్ ఇవ్వడం గమనార్హం..

## యుద్ధ ప్రాతిపదికన నష్టాన్ని అంచనా వేయండి.. వర్షాలపై సమీక్ష సందర్భంగా సీఎం రేవంత్

- మొదటి పేజి తరువాయి

. సాయంత్రం మె దక్ జిల్లాలో సీమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జిల్లా కలెక్టర్ తదితరులతో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాలు వరదల సహాయక చర్యల్లో పాల్గొన్న యంత్రాంగం తీరును అభినందించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఫోన్ చేసి యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు, వరదలు ముంచెత్తుతున్న కార ణంగా వాగులు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి లు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫోటో క్యాప్చర్ వీడియో క్యాప్చర్ ద్వారా సమగ్ర వివరాలను భద్రపరచాలని సూచించారు

వర్షపాత నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు సీఎం. జిల్లాలో యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్నే చేస్తూ ఉన్నామని.. రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని చెప్పారు. నానో యూరియా పై రైతులకు అవగాహన పెంపొందించాలని అధికారులకు సూచించారు.

## సైబర్ పంజాలో ఆలయ ఉద్యోగి.. క్రెడిట్ కార్డుల నుంచి రూ.9.60 లక్షలు స్వాహా



**హైదరాబాద్ పెన్ పవర్:** సైబర్ నేరస్తులు క్రెడిట్ కార్డులను టార్గెట్ చేస్తున్నారు. ఫోన్ చేసి బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని.. ఎంతో కొంత డబ్బులు పంపించి.. ఓటీపీ చెప్పాలని.. ఇలా ఏదో ఒకరకంగా ట్రాప్ చేసి లక్షల్లో స్వాహా చేస్తున్నారు. లేటెస్ట్ గా మహబూబాబాద్ జిల్లాలోని కురవికి చెందిన ఆలయ ఉద్యోగిని ట్రాప్ చేశారు. సైబర్ నేరస్తుల వలలో పడి రూ.9.60 లక్షలు పోగొట్టుకున్నాడు. కురవి వీరభద్రస్వామి ఆలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న జగన్నాథానికి సైబర్ నేరస్తలు ఫోన్ చేసి తాము బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నట్లు చెప్పి అతడి క్రెడిట్ కార్డు వివరాలు తెలుసుకున్నారు. అతడికి సంబంధించిన నాలుగు క్రెడిట్ కార్డుల నుంచి దశల వారీగా 9.60 లక్షలు డ్రా చేసుకున్నారు. బాధితుడి ఫోన్కు వచ్చిన మెసేజ్ చూసుకున్న అతను తాను మోస పోయినట్లు గుర్తించి ఇవాళ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

# ఆర్బీఐ మాజీ గవర్నర్ సంచలన వ్యాఖ్యలు.. రష్యా ఆయిల్ కొనటం మానేయాలని సూచన!





**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంపై అమెరికా 50% సుంకాలు విధించడం "వేకప్ కాల్" అని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. అమెరికా ప్రకటించిన టారిఫ్స్ ఎక్కువగా దేశంలోని చిన్న ఎగుమతిదారుల.. ప్రత్యేకంగా టెక్స్ టైల్, రొయ్యలు సహా ఇతరులను తీవ్రంగా దెబ్బతగలవని హెచ్చరించారు. చిన్న వ్యాపారుల జీవితాలతోపాటు భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం ఉంటుందని అన్నారు. ఈ చర్య అమెరికా-భారత సంబంధాలకు కూడా భారీ షాక్ అన్న రాజన్.. ప్రస్తుత ప్రపంచంలో పెట్టుబడులు, ఆర్థిక వ్యవస్థలు రాజకీయాల్లో ఆయుధాలుగా మారుస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ 50% టారిఫ్స్ భారత్ ఎక్కువగా ఒకే దేశంపై ఆధారపడకూడదని గమనించాలన్నారు. వాణిజ్య భాగస్వాములను విస్తరించి తూర్పు, యూరప్, ఆఫ్రికా వంటి ప్రాంతాలపై దృష్టి పెట్టాలని.. %ఖూ%తో సంబంధాలు కొనసాగిస్తూ దేశీయ సంస్కరణలు చేపట్టి 8-8.5% వృద్ధి సాధించాలి చెప్పారు రాజన్. రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను అమెరికా టార్గెట్ చేసి టారిఫ్స్ ప్రకటించినందున.. భారత్ ఆయిల్ దిగుమతుల వ్యూహంపై పునఃఆలోచన చేయాలని కూడా సూచించారు. ఈ సుంకాల వెనుక కేవలం ఆదాయం మాత్రమే కాదని అమెరికా పెద్దన్నగా తన శక్తిని కూడా ప్రదర్శిస్తోందని.. ఇండియన్ బిజినెస్ లు దీనికి సిద్ధం కావాలని చెప్పారు.

చిన్న ఎగుమతిదారులకు, ముఖ్యంగా వస్త్ర, రొయ్యల, వజ్ర వ్యాపారాలకు కష్టాలు తప్పవని అన్నారు. రష్యా నుంచి తెస్తున్న ఆయిల్ ప్రజలకు పెద్దగా ఉపశమనం కలిగించనప్పటికీ భారత ప్రభుత్వానికి, రిఫైనరీలకు మాత్రం పెద్ద మొత్తంలో ఆర్జించి పెడుతున్నందున భారత్ ఇతర దేశాల నుంచి క్రూడ్ కొనుగోళ్లకు వెళ్లటం వాణిజ్యాన్ని దెబ్బతినకుండా కాపాడుతుందని సూచించారు రఘురాం రాజన్. ఈ తీరు భారత ఎగుమతిదారులతో పాటు అమెరికాలోని కొనుగోలుదారులపై కూడా ప్రభావం చూపుతుందని ఇది దీర్ఘకాలం సాగితే కొనుగోలుదారులు ఇతర ప్రత్యామ్నాయాలను ఎంచుకునే ప్రమాదం ఉంటుందన్నారు. దీర్ఘకాలంలో భారత్ లాంటి పెద్ద ఆర్థిక వ్యవస్థ తన ఇంధన భద్రత కోసం కేవలం ఒక్క దేశంపైనే ఆదారపడటం భవిష్యత్తులో సంక్షోభానికి కూడా దారితీసే అవకాశం ఉందని దానిని లీడర్స్ గమనించాలని చెప్పారు. మొత్తానికి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రష్యా క్రూడ్ కొనుగోళ్లు ఆపటం మంచిదని ఆయన సూచించారు.

# టీవీఎస్ నుంచి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ లాంచ్ .. ఆర్బిటర్ రేంజ్ 158 కిమీ..



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని ప్రజలు ఇప్పుడిప్పుడే ఈవీల వైపుకు మళ్లుతున్నారు. ప్రధానంగా ఇంధన ఛార్జీల భారాన్ని తగ్గించుకునేందుకు మధ్యతరగతి భారతీయులు కూడా మార్కెట్లోని ఈవీ స్కూటర్ల కొనుగోలుకు వెళ్లటం అమ్మకాలను పెంచుతోంది. ఈ కారణంగా అనేక సంస్థలు కొనుగోలుదారుల బడ్జెట్, అవసరాలకు అనుగుణంగా నయా మోడల్స్ మార్కెట్లోకి తీసుకొస్తున్నాయి.

ఈ క్రమంలోనే అతిపెద్ద టూవీలర్ తయారీదారుల్లో ఒకటైన టీవీఎస్ సంస్థ %ాతీఎఛవతీ% పేరుతో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ఇవాళ (ఆగస్టు 28న) భారత మార్కెట్లోకి లాంచ్ చేసింది. దీని ఎక్స్ షోరూం ధర రూ. 99వేల900గా ఉంది. స్కూటర్ ఫుల్ ఛార్జింగ్ తో 158 కిలోమీటర్ల %×ణజ% నిర్ధారిత రేంజ్ కలిగి ఉంది. ఈ కేటగిరీలో అత్యంత ఎక్కువ మైలేజీని ఆఫర్ చేస్తున్న స్కూటర్ మోడల్ ఇదే కావటం గమనార్హం. %ఐూ ాతీఎఛవతీ 3.1 ఎెఔష్ట్ర% బ్యాటరీ ప్యాక్ తో వస్తోంది. దీనిలో క్రూయిస్ కంట్రోల్, హిల్ హోల్డ్ అసిస్టు, రివర్స్ మోడ్, ఆటోమేటిక్ హిల్-హోల్డ్, ఫాల్-ట్రిగర్డ్ మోటార్ కట్ ఆఫ్ వంటి సేఫ్టీ ఫీచర్లు కూడా ఉన్నాయి. దీనికి %ఖూదీ% ఛార్జింగ్ పోర్ట్ కూడా ఉంది. టీవీఎస్ ఆర్బిటర్ స్కూటర్ ఒక్కసారి ఫుల్ ఛార్జ్ చేయటానికి 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. దీనికి ప్రత్యేకంగా ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం లేదని తెలుస్తోంది. ఇక బండికి అందించిన 14 అంగుళాల చక్రాలు స్థిరత్వాన్ని ఇవ్వటంతో పాటు హ్యాండ్లింగ్ మెరుగుపరుస్తాయని కంపెనీ చెబుతోంది. అలాగే సీటు కింద 34 లీటర్ల స్టోరేజ్ స్పేస్ ఉండటంతో సులువుగా రెండు హెల్మెంట్లను ఇందులో పెట్టుకోవచ్చు. అలాగే ప్రయాణ సంయంలో టాప్ స్పీడ్ గంటకు 82 కిలోమీటర్లుగా ఉంది.

అలాగే స్కూటర్ డిజిటల్ క్లస్టర్ ద్వారా %ఐూ ాముఖితీశశీఅవవ్% యాప్ ద్వారా కనెక్ట్ చేయవచ్చు. దీనివల్ల జియో-ఫెన్సింగ్, కాల్ అలర్ట్స్, సేఫ్టీ అలర్ట్స్, నావిగేషన్ వంటి ఫీచర్లను వినియోగదారులు పొందవచ్చని కంపెనీ వెల్లడించింది. ఇక బండికి ముందు డిస్క్ బ్రేక్ అలాగే వెనుక వీల్ కి డ్రమ్ బ్రేక్ అందిస్తోంది టీవీఎస్. ప్రస్తుతం ఈ స్కూటరును కంపెనీ మొత్తం ఆరు రంగుల్లో అందుబాటులోకి తెస్తోంది. నియాన్ సన్‌బర్స్ట్, స్ట్రాటోస్ బ్లూ, లూనార్ గ్రే, స్టెల్లార్ సిల్వర్, కాస్మిక్ టైటానియం, మార్టిన్ కాపర్ అనే కలర్ ఆప్షన్లతో మార్కెట్లోకి వస్తోంది టీవీఎస్ ఆర్బిటర్ ఎలక్ట్రిక్ స్కూటర్.

ంసిటీ కమ్యూటింగ్ చేసేవారికి ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక బెస్ట్ ఛాయిస్ గా ఉండనుంది. ఇక చివరిగా.. కేవలం కిలోమీటరు ప్రయాణానికి 20 పైసలు మాత్రమే ఖర్చవుతుండటం మధ్యతరగతి భారతీయ కుటుంబాలకు బెస్ట్ ఎంపికగా నిలవటానికి కారణంగా మారుతుందని టీవీఎస్ భావిస్తోంది.

## కామారెడ్డిలో వరదలు తగ్గాయి.. 1200 మందిని కాపాడాం: డీజీపీ జితేందర్



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో వర్షాలు, వరదలపై డీజీపీ జితేందర్ కీలక ప్రకటన చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పోలీస్ ఫోర్స్ అప్రమత్తంగా ఉందన్నారు. కామారెడ్డి, రామాయంపేట్, నిర్మల్, మెదక్ జిల్లాలో వరద ఉధృతి తగ్గిందని తెలిపారు. పోలీసులు 24 గంటలు రెస్క్యూ టీమ్స్ తో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నారని చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ చేస్తున్నామని, ఇప్పటి వరకు 1200 మందిని కాపాడామని తెలిపారు. జలమయమైన కామారెడ్డిలో చాలా మందిని రక్షించగలిగామని.. ఎస్డీఆర్ఎఫ్ టీములు సకాలంలో ఘటన స్థలానికి చేరుకోవడంతో భారీ ముప్పు తప్పిందన్నారు.బుధవారం (ఆగస్ట్ 27) నుంచి రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా మెదక్, కామారెడ్డి జిల్లాలను వర్షం ముంచెత్తింది. ఈ రెండు జిల్లాల్లో రికార్డ్ స్థాయిలో వర్షం కురిసింది. కుండపోత వానతో మెదక్, కామారెడ్డి జలమయమయ్యాయి. కొన్ని గ్రామాలు, పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. కొన్ని గ్రామాలకు గ్రామాలే జల దిగ్బంధం కావడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడిపారు. వరుణుడు ఉగ్రరూపం దాల్చడంతో మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భారీగా వరద నీరు రోడ్లపైకి చేరడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ఎడతెరిపిలేని వర్షం, ఉప్పొంగి ప్రవహిస్తోన్న వరదలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ క్రమంలోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ టీములతో కలిసి పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

## టీ రోజుకు ఎన్నిసార్లు తాగితే ఆరోగ్యం సేఫ్..!




**హైదరాబాద్ పెన్ పవర్:** నలుగురు కలిసినా.. ఇంటికి ఎవరైనా వచ్చినా వెంటనే టీ ఆఫర్? చేస్తారు. అయితే టీని ఎప్పుడుపడితే అప్పుడు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. మరి టీ ఎప్పుడు తాగాలి.. రోజుకు ఎన్నిసార్లు తాగాలి.. మొదలగు విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. .!

మంచినీళ్ల తర్వాత ఎక్కువగా తాగే డ్రింక్? టీ అట. పొయ్యిమీదకు టీ గిన్నె ఎక్కందే చాలా ఇళ్లలో పనులు ముందుకు సాగవు. తలనొప్పి వచ్చినా, పదిమంది కలిసినా టీ తాగడం కామన్. అయితే ఖాళీ కడుపుతో టీ అస్సలు తాగకూడదు. బ్రేక్ ఫాస్ట్ చేసిన 20 నిమిషాల తర్వాత టీ తాగితే ఆరోజంతా ఎనర్జిటిక్ గా ఉంటారు. అలాగే ఎప్పుడుపడితే అప్పుడు తాగకూడదు. రోజుకు రెండు నుంచి మూడుసార్లు మాత్రమే తాగాలి. టీ మితంగా తాగడం వల్ల కార్డియోవాస్కులర్ జబ్బులు రావట. అంతేకాకుండా టైప్ – 2 డయాబెటిస్, న్యూరలాజికల్ ప్రాబ్లమ్స్, కొన్ని రకాల క్యాన్సర్లు దరిచేరవు. బ్లాక్, గ్రీన్ టీ హార్ట్ ఫ్రెండ్లీ. వాటిలో ఉండే నేచురల్ కంటెంట్ వల్ల గుండెకు సంబంధించిన వ్యాధులు రావు. అంతేకాకుండా టీ తాగడం వల్ల డీ హైడ్రేషన్ అవ్వదట. అయితే తాగొచ్చు కదా అని ఎలాగంటే అలా కాకుండా ఒక లిమిట్? లో తాగితే టీ ని ఎంజాయ్ చేయొచ్చు.

# ట్రంప్ టారిఫ్స్ భయాల్లో బుల్లిష్ స్టాక్స్: 40 శాతం లాభాన్నిచ్చే 10 స్టాక్స్ లిస్ట్ ఇదే ఇన్వెస్టర్స్..




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆగస్టు 27 బుధవారం నుంచి భారత ఎగుమతులు ట్రంప్ ప్రకటించిన 50 శాతం సుంకాలకు లోబడి ఉన్నాయి. దీంతో దేశీయంగా ఎగుమతుల్లో మెజారిటీ శాతం పన్నుల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అమెరికాలోని కంపెనీలు ప్రస్తుతం ఇండియా వేస్తున్న పన్నులతో చాలా వస్తువులకు ఆర్డర్లను క్యాన్సిల్ చేయటంతో పాటు ప్రత్యామ్నాయ సప్లయర్ల కోసం పరిశీలిస్తున్నాయి. అయితే ట్రంప్ టారిఫ్స్ వల్ల కొన్ని వ్యాపార సంస్థలు అడ్డంకులను ఎదుర్కొంటుండగా.. మరికొన్ని కంపెనీలను మాత్రం పెట్టుబడిదారులు గమనించాలి. ట్రంప్ సుంకాలు భారతీయ ఇన్వెస్టర్లను భయాలకు గురిచేస్తున్న సమయంలో కోటక్ సెక్యూరిటీస్ నిపుణుడు శ్రీకాంత్ చౌహాన్ మాత్రం పెట్టుబడిదారులకు లాభాలను తెచ్చిపెట్టగల 10 కంపెనీల వివరాలను పంచుకున్నారు. అయితే ప్రస్తుతం మార్కెట్ పరిస్థితి బలహీనంగా ఉందన్న ఆయన 6 షేర్లకు కొనుగోలు రేటింగ్ ఇవ్వటంతో పాటు 4 కంపెనీ షేర్లకు అక్యూమిలేట్ చేసుకోవచ్చని చెప్పారు.

అదానీ పోర్ట్స్ స్టాక్ ప్రస్తుతం రూ.1,315.50 రేటు వద్ద ఉండగా.. దీని టార్గెట్ ధర రూ.1,840గా చెప్పారు. అంటే ఇన్వెస్టర్లకు 40% వరకు లాభం వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

రియల్టీ రంగానికి చెందిన %ణాఖీ% స్టాక్ టార్గెట్ ధరను రూ.1,020 పేర్కొనగా.. ఇది ప్రస్తుత ధర రూ.754.75 కంటే 35% ఎక్కువగా ఉంది.

ఉక్కు తయారీ సంస్థ జిందాల్ స్టీల్ కంపెనీ షేర్లు ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధర కంటే 26 శాతం పెరిగి భవిష్యత్తులో రూ.1225 రేటుకు చేరుకోవచ్చని చౌహాన్ చెప్పారు.

ఐటీ సేవల రంగానికి చెందిన దిగ్గజం టెక్ మహీంద్రా తన వ్యాపారాన్ని మళ్లీ బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నందున భవిష్యత్తులో స్టాక్ ఒక్కోటి రూ.1,830కి చేరతాయని నిపుణుడు అంచనా వేశారు.

ఆటో రంగానికి చెందిన మహీంద్రా %ఢ% మహీంద్రా ట్రాక్టర్లతో పాటు కార్ల వ్యాపారం మెరుగుపడుతుందని దీంతో స్టాక్ ప్రస్తుతం ఉన్న రేటు రూ.3,330 నుంచి పెరిగి రూ.3,800కి చేరుకుంటుందని కొత్త టార్గెట్ ధరను వెల్లడించారు శ్రీకాంత్.

ఇదే క్రమంలో శ్రీకాంత్ చౌహాన్ బులిష్ వ్యూహాన్ని కలిగి ఉన్న ఇతర స్టాక్స్ లిస్ట్ గమనిస్తే..

కోఫోర్జ్ స్టాక్15% పెరుగుదలను చూడనుంది.

అంబర్ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ 23% పెరుగుదలను చూడనుంది.

కెనరా బ్యాంక్ స్టాక్ 18% పెరుగుదలను చూడనుంది.

కాస్ట్రోల్ ఇండియా స్టాక్ 17% పెరుగుదలను చూడనుంది.

రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్12% పెరుగుదలను చూడనుంది.

# ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్.. శంషాబాద్ ఎయిర్ పోర్టులో చికితకు ఘనస్వాగతం



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్?షిప్ టోర్నమెంట్?లో సత్తా చాటింది తెలంగాణ క్రీడాకారిణి చికిత తానిపర్తి. గోల్డ్ మెడల్ సాధించి స్వరాష్ట్రానికి వస్తున్న సందర్భంగా గురువారం (ఆగస్టు 28) ఆమెకు ఘనస్వాగతం లభించింది. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వెళ్లి అభినందించారు. కెనడాలోని విన్నిపెగ్‌లో జరిగిన టోర్నమెంట్‌లో ఇండియా తరఫున బరిలోకి దిగిన చికిత.. స్వర్ణ పథకం సాధించి చరిత్ర సృష్టించింది. ప్రపంచ యవనికపై భారత జెండా ఎగరవేసిన తెలంగాణ ముద్దుబిడ్డ చికితను అభినందించేందుకు మంత్రితో పాటు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి తదితరులు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. చికితను అభినందించి ఘనస్వాగతం పలికారు. చికిత తానిపర్తి పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన క్రీడాకారిణి. ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో అండర్–21 మహిళల విభాగంలో స్వర్ణ పతకం సాధించింది. కెనడా టూర్

పూర్తి చేసుకుని ఇండియాకు వచ్చిన చికిత.. సొంతగడ్డకు వస్తున్న క్రమంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు క్రీడాకారులు పెద్ద ఎత్తున చేరుకుని స్వాగతం పలికారు.

# చాక్లెట్..చీజ్ తింటే గుండె జబ్బులు రావట..!

హైదరాబాద్ పెన్ పవర్:వీగన్?, కీటో, బుద్దా బౌల్?... ఇలా డైట్? ఏదైనా సరే చీజ్, చాక్లెట్ వెతికినా కనిపించవు. కాస్త ఒళ్లు చేస్తే చాలు వీటిని పూర్తిగా పక్కనపెట్టేస్తారు. కానీ, గుండె ఆరోగ్యానికి చీజ్, చాక్లెట్?ని మించిన బెస్ట్ మెడిసిన్ మరొకటి లేదట. ఇవి గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడతాయని యూనివర్సిటీ ఆఫ్ నేపుల్స్ స్టడీ చెప్తోంది.రోగ్యం పేరుతో చాలామంది చీజ్, చాక్లెట్స్ కి దూరంగా ఉంటారు. కానీ, యూనివర్సిటీ ఆఫ్ నేపుల్స్ చేసిన కార్డియోవాస్క్యులర్ స్టడీ మాత్రం చీజ్, చాక్లెట్ ని డైట్ లో చేర్చాల్సిందే అంటోంది. వీటిల్లో బోలెడు ఆరోగ్యం దాగుందని చెబుతున్నారు రీసెర్చర్లు. చీజ్, చాక్లెట్స్ తినడం వల్ల కార్డియోవాస్క్యులర్ రిస్క్ నుంచి తప్పించుకోవచ్చని ఈ స్టడీలో తేలింది. ఈ స్టడీ ప్రకారం రోజుకి యాభై గ్రాములు చీజ్, 20 నుంచి 45 గ్రాముల చాక్లెట్ తింటే గుండెకి




చాలా మంచిది. అంతేకాదు రోజుకి రెండు వందల గ్రాముల డైరీ ప్రొడక్ట్స్ ని తినొచ్చట.
చీజ్, పెరుగు తయారీలో ఉండే ఫర్మంటేషన్ ప్రాసెస్ వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వీటిల్లో ఉంటే ఫ్లేవనోల్స్ కూడా గుండెకి మేలు చేస్తాయి. చాక్లెట్స్ కూడా గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయని చెప్పింది ఈ స్టడీ. కానీ, ఏ చాక్లెట్ బెస్ట్ అనేది మాత్రం చెప్పలేదు. అయితే ఇంతకుముందు జరిగిన స్టడీ రిజల్ట్స్ చూస్తే డార్క్ చాక్లెట్స్ గుండెకి చాలా మంచివి. వీటిల్లోని ఫ్లేవనోల్స్, యాంటీ ఆక్సిడెంట్స్, ఇతర న్యూట్రియంట్స్ గుండెకి మేలు చేస్తాయి.

# సిరిసిల్లలో ఎయిర్ ఫోర్స్ రెస్క్యూ ఆపరేషన్ సక్సెస్.. ఐదుగురు రైతులు సేఫ్

హైదరాబాద్ పెన్ పవర్: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. గంభీరావుపేట మండలం నర్మాల వాగులో చిక్కుకున్న ఐదుగురు రైతులను ఎయిర్ ఫోర్స్ రెస్క్యూ టీమ్ రక్షించింది. హెలికాప్టర్ సహాయంతో వాగులో చిక్కుకున్న ఐదుగురు రైతులను కాపాడారు అధికారులు. రెస్క్యూ ఆపరేషన్ విజయవంతం కావడంతో అధికారులు, రైతులు, బాధితుల కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.
రాజన్న సిరిసిల్ల జిల్లాలో బుధవారం (ఆగస్ట్ 27) భారీ వర్షం కురిసింది. వరుణుడు ఉగ్రరూపం చూపించడంతో సిరిసిల్ల జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, కాలువలు పొంగిపొర్లాయి. ఈ క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల వాగులో పొలం పనుల కోసం వెళ్లిన ఐదుగురు రైతులు చిక్కుకుపోయారు. వాగులో వరద ఉధృతి




ఎక్కువగా ఉండటంతో బయటకు రాలేపోయారు. బుధవారం (ఆగస్ట్ 27) నుంచి వాగులోనే బిక్కుబిక్కుమంటూ గడిపారు. విషయం తెలుకున్న కేంద్ర హెూంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ రెస్క్యూ ఆపరేషన్ కోసం ఇండియన్ ఎయిర్ ఫోర్స్?ను ఆశ్రయించారు. రైతులకు కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ కోసం ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్లు పంపించాలని కోరారు. బండి సంజయ్ అభ్యర్ధను మేరకు గురువారం (ఆగస్ట్ 28) ఎయిర్ ఫోర్స్ రంగంలోకి దిగింది. నర్మాల వాగులో చిక్కుకున్న ఐదుగురు రైతులను సురక్షితంగా కాపాడింది.

# దేశ జనాభా, మతమార్పిడులపై ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భగవత్ దేశ జనాభాపై కీలక వ్యాఖ్యలు చేశారు. జనాభా క్షీణతను నివారించి, దేశ స్థిరత్వాన్ని కాపాడేందుకు ప్రతి భారతీయ జంట ముగ్గురు పిల్లలను కనాలని ఆయన పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో గురువారం జరిగిన "100 వర్ష్ కీ సంఘ్ యాత్ర" కార్యక్రమంలో ప్రేక్షకులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ సూచన చేశారు.సంతానోత్పత్తి రేటు మూడు కంటే తక్కువగా ఉన్న సమాజాలు క్రమంగా అంతరించిపోతాయని నిపుణులు చెబుతున్నారని ఆయన గుర్తుచేశారు. "మన దేశంలో సంతానోత్పత్తి రేటు 2.1గా ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. ఇది సగటు లెక్కల్లో బాగానే ఉన్నా, ఆచరణలో 0.1 బిడ్డకు జన్మనివ్వడం సాధ్యం కాదు కదా? అందుకే రెండు తర్వాత మూడో బిడ్డ తప్పనిసరి అవుతుంది" అని ఆయన వివరించారు.సరైన వయసులో వివాహం చేసుకుని ముగ్గురు పిల్లలను కంటే తల్లిదండ్రులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తనకు వైద్యులు చెప్పినట్లు భగవత్ తెలిపారు. అంతేకాకుండా, ముగ్గురు తోబుట్టువులు ఉన్న ఇంట్లో పిల్లలకు అహం అదుపులో ఉంటుందని, భవిష్యత్తులో వారి కుటుంబ

జీవితంలో ఎలాంటి ఇబ్బందులు రావని ఆయన అభిప్రాయపడ్డారు .దేశ శ్రేయస్సు దృష్ట్యా ప్రతి జంట ముగ్గురు పిల్లల లక్ష్యాన్ని పెట్టుకోవాలని ఆయన కోరారు. అయితే, జనాభా అదుపు తప్పకూడదని కూడా హెచ్చరించారు. "జనాభా ఒక వరం, కానీ అదే సమయంలో భారం కూడా కావచ్చు. అందరికీ ఆహారం అందించాల్సి ఉంటుంది. జనాభా నియంత్రణలో ఉంటూనే, తగినంత సంఖ్యలో ఉండేలా చూసుకోవాలి. దీనికోసం ప్రతి కుటుంబానికి ముగ్గురు పిల్లలు ఉండాలి, అంతకుమించి మరీ ఎక్కువగా వద్దు. అప్పుడే వారి పెంపకం కూడా సరిగ్గా ఉంటుంది" అని భగవత్ నొక్కిచెప్పారు.ప్రస్తుతం అన్ని వర్గాల్లోనూ జననాల రేటు తగ్గుతోందని, అయితే హిందువుల్లో ఇది మొదటి నుంచి తక్కువగా ఉండటంతో మరింత స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. వనరులు తగ్గి, జనాభా పెరిగినప్పుడు ప్రకృతి సహజంగానే ఇలా చేస్తుందని, ఈ వాస్తవికతకు యువతరాన్ని సిద్ధం చేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందని భగవత్ పేర్కొన్నారు.ఆయన ఇంకా మాట్లాడుతూ, మతమార్పిడులు, అక్రమ వలసలతోనే అసలు సమస్య వస్తోందని అన్నారు. అక్రమ వలసదారులకు మన దేశంలో ఉద్యోగాలు ఇవ్వవద్దని పిలుపునిచ్చారు. ఉపాధి విషయంలో మన దేశానికి చెందిన ముస్లింలను కూడా కలుపుకుని వెళ్లాలని ఆయన అన్నారు.

## భారీ వర్షాలతో రైళ్ల రద్దు.. ఈ రూట్లలో వెళ్లేవారికి అలర్ట్.. రద్దైన రైళ్లు ఇవే..



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణాలో గడిచిన 24 గంటల్లో దంచి కొట్టిన వర్షాలకు పలు జిల్లాలకు వరదలు పోటెత్తాయి. కొన్ని చోట్ల ఊర్లకు ఊర్లే జలమయం అయ్యాయి. వర్షాల వరదల భీభత్సకి రోడ్లతో సహా రైలు మార్గాలు కూడా కొట్టుకుపోయాయి. అయితే ప్రయాణికుల భద్రత, ముందు జాగ్రత్తల పై దృష్టి పెట్టి భారతీయ రైల్వే శాఖ కొన్ని మార్గాల్లో రైళ్ల రాకపోకలు రద్దు చేయగా, మరికొన్ని చోట్ల తాత్కాలికంగా నిలిపివేసింది.

**తాత్కాలికంగా రద్దు చేసిన ట్రైన్ల వివరాలు:**

17003 – కాజీపేట్ నుండి సిర్పూర్ టౌన్
17004, 17035, 17036 – బల్లార్షా నుండి కాజీపేట్
77631, 77632, 77633, 77634, 77635, 77636, 77637, 77638 – బీదర్ నుండి కాలాబుర్గి
17035, 17036– కాజీపేట నుండి బల్లార్ష
67771, 67772 సిర్పూర్ టౌన్ నుండి కరీంనగర్
67773, 67774 కరీంనగర్ నుండి బోధన్

**ఈ మార్గంలో రద్దు చేసిన ట్రైన్ల వివరాలు :**

17033 – భద్రాచలం నుంచి బల్లార్షా వెళ్లాల్సిన ట్రైన్ ను కాజీపేట నుండి బల్లార్ష మధ్య తాత్కాలికంగా రద్దు చేసారు.
17034 సిర్పూర్ టౌన్ నుంచి భద్రాచలం వెళ్లాల్సిన ట్రైన్ ను సిర్పూర్ టౌన్ నుండి కాజిపేట్ వరకు తాత్కాలికంగా రద్దు చేసారు.
17234, 17233– సికింద్రాబాద్ సిర్పూర్ కాజాజ్ నగర్ మధ్య ప్రయాణించాల్సిన ట్రైన్ ను కాజిపేట్ నుండి సిర్పూర్ కాజాజ్ నగర్ మధ్య రద్దు చేసారు.

## నిజామాబాద్ భీంగల్ లో ఎక్సైజ్ ఆఫీసు చుట్టూ వరద... చిక్కుకున్న ఇద్దరు ఉద్యోగులు




హైదరాబాద్ పెన్ పవర్:గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ అతలాకుతలం అయ్యింది. బుధవారం ( ఆగస్టు 27 ) నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మెదక్, కామారెడ్డి జగిత్యాల, నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో జనజీవనం స్తంభించి పోయింది. ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ లో కప్పలవాగు పక్కన ఉన్న ఎక్సైజ్ ఆఫీసు చుట్టూ వరద చేరింది. దీంతో ఇద్దరు ఉద్యోగులు ఆఫీసులోనే చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై అధికారులకు సమాచారం అందించారు స్థానికులు. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. గత రెండు రోజులుగా నాన్ స్టాప్ గా కురుస్తున్న వర్షానికి సిద్ధిపేట జిల్లాలో జనజీవనం స్తంభించిపోయింది. భారీగా వరద నీరు వచ్చి చేరడంతో నిండు కుండలా మారింది.సిద్దిపేటలోని శ్రీనగర్ కాలనీ నీట మునిగింది. కాలనీ రోడ్లపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. పలు ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో సిద్దిపేట మున్సిపల్ అధికారులు కాలనీలో నిలిచిన నీటిని తొలగించడానికి చర్యలు చేపట్టారు.

# హైదరాబాద్ టూ ఆదిలాబాద్ రూటు మారింది : రెగ్యులర్ హైవే ఎక్కితే ఇరుక్కుపోతారు.. గూగుల్ మ్యాప్ ను నమ్ముకుంటే మునిగిపోతారు..!

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ టూ అదిలాబాద్.. అదే విధంగా అదిలాబాద్ టూ హైదరాబాద్.. జాతీయ రహదారి 44.. దీన్ని నాగపూర్ హైవే అంటారు.. గూగుల్ మ్యాప్ కూడా ఈ రహదారినే చూపిస్తుంది.. ఇప్పుడు ఈ రూటు మారింది. భారీ వర్షాలతో కామారెడ్డి దగ్గర రోడ్లు కొట్టుకుపోవటంతో.. ఇప్పటికే 20 కిలోమీటర్లు ట్రాఫిక్ జాం అయ్యింది. చాలా ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణ పోలీస్.. అత్యంత కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్ టూ అదిలాబాద్ తోపాటు అదిలాబాద్ టూ హైదరాబాద్ రూటును మార్చింది. ఈ వివరాలు మీ కోసం..




**హైదరాబాద్ టూ అదిలాబాద్ మారిన రూటు ఇది :**

హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు జాతీయ రహదారి 44 నాగపూర్ హైవేపై వెళ్లే భారీ వాహనాలను హైదరాబాద్ సిటీ శివార్లలోనే ట్రాఫిక్ డైవర్షన్ చేస్తున్నారు. మేడ్చల్ చెక్‌పోస్ట్ దగ్గర భారీ వాహనాలను కరీంనగర్ హైవే వైపు మళ్లిస్తున్నారు. మళ్లిస్తారు.

మేడ్చల్ చెక్‌పోస్ట్ ? సిద్దిపేట ? కరీంనగర్ ? జగిత్యాల ? కోరుట్ల ? మెట్‌పల్లి ? ఆర్మూర్ మీరుగా ఆదిలాబాద్ చేసుకుకోవాలి. మేడ్చల్ చెక్ పోస్ట్ దగ్గర నుంచి మళ్లించేది భారీ వాహనాలు. అంటే లారీలు, కంటైనర్లు వంటి భారీ వెహికల్స్.

హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు జాతీయ రహదారి -44 (నాగ్‌పూర్ హైవే) ద్వారా వెళ్తున్న తేలికపాటి వాహనాలను తూప్రాన్ దగ్గర దారి మళ్లిస్తున్నారు. కరీంనగర్ హైవేకు కనెక్ట్ చేస్తున్నారు.

మేడ్చల్? తూప్రాన్ ? సిద్దిపేట ? కరీంనగర్ ? జగిత్యాల ? కోరుట్లా ? మెట్‌పల్లి ? ఆర్మూర్ మీదుగా ఆదిలాబాద్ చేరుకోవాలి.

ంకామారెడ్డి - డిచ్‌పల్లి - ఆర్మూర్ మధ్య జాతీయ రహదారి 44 రోడ్డు కోతకు గురైంది. రోడ్డు కొట్టుపోయింది. దీంతో హైదరాబాద్ నుంచి అదిలాబాద్ లేదా నాగపూర్ జాతీయ రహదారిపై వెళ్లాలనుకునే వాహనదారులు అందరూ కూడా హైదరాబాద్ లో బయలుదేరే ముందే ఈ డైవర్షన్ విషయాన్ని గుర్తించాలి. కాదు కూడదు అని గూగుల్ మ్యాప్ చూసుకుని వెళితే మాత్రం బుక్ అయిపోతారు. ట్రాఫిక్ లో ఇరుక్కుంటారు. ఇప్పటికే ఆయా డైవర్షన్ పాయింట్ల దగ్గర ట్రాఫిక్ పోలీసులు అలర్ట్ ఇచ్చారు. ఈ విషయాన్ని గమనించి.. ట్రాఫిక్ పోలీసులు చెప్పినట్లు తమ ప్రయాణ మార్గాలను మార్చుకోవాలి. నాగపూర్, అదిలాబాద్ వైపు వెళ్లే వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలి.

**అదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే రూటు కూడా మారింది :**

భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ జలమయం కావటంతో ఆదిలాబాద్ నుంచి వయా కామారెడ్డి మీదుగా హైదరాబాద్

వెళ్లే రూటు కూడా మారింది. నిర్మల్ దగ్గర ఉన్న కొండాపూర్ బ్రిడ్జి నుంచి ఎడమ వైపునకు తిరిగి డైవర్షన్ మార్చుకుని కొండాపూర్ నుంచి వయా మామడ, ఖానాపూర్ మెట్ పల్లి, జగిత్యాల్, కరీంనగర్ మీదుగా హైదరాబాద్ వెళ్లాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రకటించారు.

## సిద్ధిపేట జిల్లాలో వర్ష బీభత్సం.. నీట మునిగిన శ్రీనగర్ కాలనీ...




**హైదరాబాద్ పెన్ పవర్:**సిద్ధిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి, మెదక్ జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ఈ క్రమంలో సిద్ధిపేటలోని శ్రీనగర్ కాలనీ నీట మునిగింది. కాలనీ రోడ్లపై నుంచి వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. పలు ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో సిద్ధిపేట మున్సిపల్ అధికారులు కాలనీలో నిలిచిన నీటిని తొలగించడానికి చర్యలు చేపట్టారు. ంమరో పక్క భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో సిద్ధిపేటలోని కోమటి చెరువు నిండుకుండను తలపిస్తుంది. ఈ క్రమంలో కోమటి చెరువు మత్తడి పారుతోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో మూడు రోజుల ( ఆగస్టు 28 నుంచి) పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణలో కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయింది.

వాయువ్య బంగాళాఖాతం దాని పరిసరాల్లో ఒడిశా, వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. సముద్ర మట్టం నుంచి 5.8 కిలోమీటర్ల మధ్యలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది రాగల 24 గంటల్లో అల్పపీడనంగా బలపడనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. తూర్పు ఆగ్నేయ దిశలో ఈశాన్య బంగాళాఖాతం వరకు వృత్తాకార పవన ద్రోణి కొనసాగుతుంది.

## బుడమేరుకు నీరు... భయపడాల్సిన అవసరం లేదన్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

3 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడి

మున్నేరు వాగుకు వరద నీరు వచ్చినప్పటికీ ఏపీలో ఇబ్బందికర పరిస్థితి లేదన్న కలెక్టర్

ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**హైదరాబాద్ పెన్ పవర్:**బుడమేరుతో భయపడాల్సిన అవసరం లేదని, అక్కడ వరద పరిస్థితి ఏమీ లేదని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. 3 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని, పరిస్థితి అంతా నియంత్రణలోనే ఉందని ఆయన తెలిపారు. ప్రజలు భయపడాల్సిన పని లేదని అన్నారు. పోతుల వాగు, నల్ల వాగు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో వరద పరిస్థితిపై హోంమంత్రి అనిత, ఇతర ఉన్నతాధికారులు ఆరా తీశారని కలెక్టర్ తెలిపారు.




ఖమ్మం, వరంగల్‌లో కురుస్తున్న వర్షాలతో మున్నేరు వాగుకు వరద నీరు వస్తోందని, అయితే దీని వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఇబ్బందికర పరిస్థితులు లేవని తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తే 95 గ్రామాలపై భారం పడుతుందని అన్నారు. వారికి ఇప్పటికే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, కొండ ప్రాంతంలో ఉన్న వారు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని అన్నారు. పల్లె నుంచి పట్నం వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని చెప్పారు.

**ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక**

ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్-ఫ్లో, ఔట్-ఫ్లో ప్రస్తుతం 4.05 లక్షల క్యూసెక్కులుగా ఉంది. వర్షాల నేపథ్యంలో కృష్ణా, గోదావరి, తుంగభద్ర నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.